పాలమూరుబిడ్డకు

# నేడు పట్టాభిషేకం

▶▶ తెలంగాణ సియంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం ▶▶ ఉమ్మడి జిల్లా నుండి తరలనున్న కాంగ్రెస్ శ్రేణులు ▶▶ కొత్త క్యాబినెట్‌లో మంత్రి పదవులు దక్కేదెవరికో ?

మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర 2వ ముఖ్యమంత్రిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కొడంగల్ యంఎల్‌ఏ రేవంత్ రెడ్డి నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మిగతా 2లో



మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

గురువారం 7 డిసెంబర్ 2023 పేజీలు 08









# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు నడవాలి





చిన్నచింతకుంట మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో, ఆయన ఆశయ సాధనను కొనసాగిస్తూ యువకులు ముందుకు నడవలని మండల కోఆప్షన్ సభ్యులు మహమూద్ మాజీ కో ఆప్షన్ సభ్యులు జి.జి.పౌలు మద్దూర్ గ్రామ సర్పంచ్ అంజనమ్మ బాల వర్ధన్ మాజీ ఎంపిటిసి ప్రదీప్ రెడ్డి అన్నారు. బుధవారం అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి మండల పరిధిలోని మద్దూరు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న, ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారన్నారు. అంబేద్కర్ జీవితం భావితరాలకు స్ఫూర్తి దాయకమని అంటారనితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కావున నేటి యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ ప్రతాప్, శేఖర్, సంసోన్, డి వెంకటన్న, జయరాజు, చాకలి అశోక్, కురువ గోపాల్, గుండన్న, మద్దూర్ , షెడ్రేక్ ,కు నర్సింలు గౌడ్, కూరగాయల, కురుమన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



కౌకుంట్ల మేజర్ న్యూస్: కౌకుంట్ల మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 76వ వర్ధంతిని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలయిన పుట్టపల్లి, శ్రంపల్లి, రాజోలి, అప్పంపల్లి, ముచింతల్ ,తిరుమలాపూర్, లో బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి సాంబశివుడు, వార్డ్ నెంబర్ నరేష్, సుమన్ మహారాజ్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న ఎస్ సూర్య మోహన్ రెడ్డి



మరికల్ మేజర్ న్యూస్: మరికల్ మండలంలోని ఎలిగండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జయసింహ గౌడ్ బుధవారం ఉదయం గుండెపోటుతో మరణించడం జరిగినది. కాంగ్రెస్ కార్యకర్త జయసింహ గౌడ్ పేద కుటుంబం కావడంతో వెంటనే స్పందించి మరికల్ పట్టణ సూర్యచంద్ర పౌండేషన్ అధినేత ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఎలిగండ్ల గ్రామానికి వెళ్లి జయసింహ గౌడ్ కుటుంబ సభ్యులకు 10,000 పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ సందర్భంగా సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్త అయిన జయసింహ గౌడ్ కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెలగంది వీరన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్ల కృష్ణయ్య.హరీష్ కుమార్.సత్యన్న.రామకృష్ణ.జంగిడి ఆంజనేయులు.పి రాఘవేందర్.కాటేకొండ ఆంజనేయులు.వెంకటేష్.శ్రీకాత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వల్లే తెలంగాణ రాష్ట్ర కళ సాకారమైంది

-ఘనంగా వనపర్తిలో డాక్టర్.బి.అర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

-నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నేతలు

వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వలనే తెలంగాణ రాష్ట్ర కళ సాకారమైందని బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ అన్నారు. బుదవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణం లో అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.అంబేద్కర్ చిన్న రాష్ట్రల వల్ల అభివృద్ధి సాధ్యమన్నారని ఆయన చెప్పారు .అది స్ఫూర్తిగా తీసుకుని కె.సి.అర్ రాష్ట్రాన్ని సాధిం చారన్నారు.అంబేద్కర్ ఆశయాలు సాధించడానికి అందరం కలిసి కృషి చేయాలని ఆయన పిలుపనిచ్చారు ఈకార్యక్రమంలో వాకిటిశ్రీదర్, బి.లక్ష్మయ్య, జి.రాములు యాదవ్,పి.రమేష్ గౌడ్,గంధం.బాలపేరుమీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, ఎన్.శ్యామ్,కౌన్సిలర్స్ బండారు.కృష్ణ,నాగన్న యాదవ్, నాయకులు ఉంగ్లమ్. కృ ష్ణ, .రహీమ్,గంధం.పరంజ్యోతి,శరవంద, డ్యానియల్, సయ్యద్. జమీల్, నందిమల్లరమేష్, గంధంశాంతి కుమార్ పాల్గొన్నారు.

# కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శన



అల్లంపూర్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ వర్ధంతి సందర్భంగా అల్లంపూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనం నుండి కాలానికి చెందిన మహిళలు కాలనీ వాసులు యువత పెద్ద ఎత్తున కోతులను వెలిగించి అంబేద్కర్ కాలర్ నుంచి ర్యాలీగా నిర్వ హించి ఎంపీడీవో కార్యా లయం దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం కాలనీవాసులు పెద్దలు ముందుగా జ్యోతిష్యం చేసి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కాలానికి చెందిన పెద్దలు విగ్రహం ముందు కొవ్వొత్తులను వెలిగించి అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాలానికి చెందిన ఎస్బిఐ విశ్రాంతి ఉద్యోగి మాజీ అంబేద్కర్ కాలనీ అధ్యక్షుడు మద్దిలేటి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి ఒక వెలుగునిచ్చారని అన్నారు. ఈరోజు అనేక పదవులలో మంత్రులు పదవులు అనుభవిస్తున్నారంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పెట్టిన పుణ్యమే అని అన్నారు. నేడు యువత ఉద్యోగ అవకాశాలలో ఐఏఎస్ ఐపీఎస్ అనేక పదవులు అనుభవించి విధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లను ప్రతి దళితులు ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. దళితులు ప్రత్యేకంగా రాజకీయాలలోనే కాకుండా ఉద్యోగ అవకాశాలలో ముందుకు వెళుతున్నారని ఈ సందర్భంగా అంబేద్కర్ కాలానికి చెందిన వాళ్లు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరుబిడ్డకు నేడు పట్టాభిషేకం

మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర 2వ ముఖ్యమంత్రిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కొడంగల్ యంఎల్ఏ రేవంత్ రెడ్డి నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధించడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సర్వం సిద్ధమైంది. కాంగ్రెస్ అధిష్టానం నుండి గ్రీన్ సిగ్నల్ అందడంతో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేరు ఖారురు చేస్తూ షీడ్ కవర్‌లో ఆయన పేరును ఏకగ్రీవంగా అమోదించారు. టిపిసిసి అధ్యక్షుడుగా కొనసాగుతున్న ఆయనను సియల్‌పి నేతగా యంఎల్ఏలు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. రేవంత్‌రెడ్డి సియంగా బాధ్యతలు చేపడుతున్న నేపథ్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ప్రమాణ స్వీకరోత్సవానికి సిద్ధమైయ్యారు. నేడు హైద్రాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో మధ్యాహ్నం 1 గం॥కు ప్రమాణస్వీకరం చేయనున్నారు. ముఖ్యమంత్రితోపాటు మంత్రులుగా పలువురు యంఎల్ఏలు కూడా పదవి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ క్యాబినేట్‌లో మంత్రి పదవులు దక్కేది ఎవరికోనని ఆ అవకాశం ఎవరికి వరిస్తుందోనని కాంగ్రెస్ వర్గాల్లో అసక్తి నెలకొంది. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా నుండి మొత్తం 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 12 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు యంఎల్ఎగా ఘనవిజయం సాధించారు. ఇద్దరు సిట్టింగ్ బిఆర్‌యస్ మంత్రులను సైతం ఓడించారు. కాంగ్రెస్ తరపున గెలిచిన వారిలో మంత్రులుగా పనిచేసిన అనుభవం ఉన్నవారు, యంఎల్ఏలుగా పనిచేసిన అనుభవం ఉన్నవారు అనేక మంది ఉన్నారు. సామాజిక సమీకరణల నేపథ్యంలో ఉమ్మడి జిల్లా నుండి ఒక్కరిద్దరికి మంత్రి పదవి దక్కె అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కొల్లాపూర్ నియోజకవర్గం నుండి గెలిచిన సీనియర్ నాయకుడు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు బెర్త్ ఖాయమని పలువురు అంటున్నారు. అదే విధంగా రాష్ట్రంలోనే ముదిరాజ్ సామాజిక వర్గంనుండి ఒకే ఒక్కడుగా గెలుపొందిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మక్తల్ యంఎల్ఏ వాకిట శ్రీహరికి మంత్రి పదవి దక్కే చాన్స్ ఉందని ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లా నుండి గెలుపొందిన కొడంగల్ యంఎల్ఏ రేవంత్ రెడ్డి నేరుగా ముఖ్యమంత్రి పీఠాన్ని అదిష్టించనున్నారు. మొత్తంపైన రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తరలి వేల్లారు.

## 23 న జిల్లా శ్రీమద్భవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు



మహబూబ్ నగర్ సంస్కృతికం మేజర్ న్యూస్ : శ్రీరామకృష్ణ సేవా సమితి, వెంకటేశ్వర కాలనీలో భగవద్గీత పోటీలు ఈ నెల 23 న ఉదయం నిర్వహిస్తారు. "గీతాజయంతి" సందర్భంగా శ్రీమద్భవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సంస్కృత భారతీ ప్రతి సంవత్సరం విద్యార్థులకు చదువుతో పాటు మంచి సంస్కారాన్ని, దైవభక్తిని, దేశభక్తిని . అందించే లక్ష్యంతో విద్యార్థులలో స్పష్టమైన ఉచ్ఛారణశక్తి, జ్ఞానశక్తి, మానసిక, భౌద్ధిక, సాంస్కృతిక వికాసమునకు భగవద్గీత పచనము అత్యంత అవసరం. ద్వాదశ (12వ) అధ్యాయము భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహిస్తారు. శిశుస్థాయి నుండి 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తారు. గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసాపత్రము ఇవ్వబడును. భగవద్గీత శత శ్లోకీ 14, 15, 16, 17 అధ్యాయాలు, గీతా మహాత్మ్యములోని మొత్తం 108 శ్లోకాలు చెప్పిన వారికి సన్మానం, ప్రశంసా పత్రం అందజేస్తామని డా? యం. భరద్వాజ నారాయణ రావు జిల్లా అధ్యక్షులు, జ్యోషి ఆనందాచార్యులు, వేదాంత పండితులు జిల్లా అధ్యక్షులు మలిశెట్టి నాగరాజు జిల్లా కార్యదర్శి తెలిపారు.రాజ్ మహేష్,సీతారామ శాస్త్రి,వెంకట్ రెడ్డి,వాగరాజు, రవికుమార్,కేశవులు,సుధాకర్,వెంకట్ రెడ్డి,యాదగిరి పోటీ కరపత్రం విడుదల చేశారు. పూర్తి వివరాలకు సెల్ 9678976781కు సంప్రదించవచ్చు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బిజెపి మండల మాజీ అధ్యక్షులు బాలస్వామి..



వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందింది విషయం తెలుసుకున్న బిజెపి మండల మాజీ అధ్యక్షులు బాలస్వామి గుప్త బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఆయన వెంట బిజెపి కొట్ర. బుత్ అధ్యక్షులు భూష రాజు. బాలస్వామి .కృష్ణ. వెంకట్ నారాయణ. శ్రీశైలం. యాదయ్య. రాములు తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



వంగూరు మేజర్ న్యూస్ : మండలంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాల మహానాడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ పూలే విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశంలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండితరావు మాల మహానాడు మండల అధ్యక్షులు దొడ్డి విష్ణు జనార్ధన్ ఎర్రవోలుశీను మల్లేష్ అంతయ్య కృష్ణయ్య మబ్బు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి 25వేల రూపాయల ఆర్థిక సాయం.



వెల్దండ మండల పరిధిలోని కోట్ర : గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి. ఆలయానికి జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ ఉద్యోగి కోటి చింతల పురుషోత్తం. తన తల్లి రఘునందన దేవి చేతుల మీదుగా బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు. మడ్డి అంజయ్య గౌడ్. సాయిలు గౌడ్. నాగేష్ గౌడ్. వెంకటయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే శ్రీహరిముదిరాజ్ కు మంత్రి పదవి ఇవ్వాలి.



వెల్దండ. మక్తల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్. కు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నూకం వెంకటయ్య ముదిరాజ్ .బుధవారం ఒక తెలిపారు. రాష్ట్రంలో ముదిరాజ్ కులస్తులు అధికంగా ఉన్న సామాజిక వర్గం అన్నారు. ప్రభుత్వ పెద్దలు ఆలోచించి శ్రీహరి ముదిరాజ్ మంత్రి పదవి పదవిలో చోటు కల్పించి న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ధన్వాడ నూతన బస్టాండ్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ధన్వాడ మేజర్ న్యూస్ : ధన్వాడ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న బస్టాండు పనులను కాంగ్రెస్ నాయకులుపరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కావాలి నరహరి ముదిరాజ్, జట్రం లక్ష్మయ్య గౌడ్, నరేందర్ గౌడ్, నీరటి రామచంద్రయ్య ముదిరాజ్, లద్దరి రాజు, టప కృష్ణ ముదిరాజ్, నీరటి బాబా ముదిరాజ్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## పనులు వేగవంతం చేయాలి



మానవపాడు మేజర్ న్యూస్ : నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ పనులను వేగవంతం చేయాలని ఎంపిడివో రమణారావు అన్నారు. మండలంలోని కొర్విపాడు,చంద్రశేఖర్ నగర్ గ్రామాల్లోని నర్సరీలను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాగ్ ఫీల్లింగ్ ,విత్తనాలు నాటే పనులను వెంటనే పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు. ప్రతి నర్సరీలకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు పరిశీలించి పనుల వివరాలను నమోదు చేయాలని తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



మిడ్జిల్ మెజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం మండల కేంద్రంలో ఎంపీపీ సుదర్శన్ స్థానిక నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య ఆరోగ్యం ఉపాధి రక్షణ నివాసం బావ ప్రకటనలకు సమన్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత బిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బుచ్చయ్య బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ నాయకులు వెంకటరెడ్డి బాలయ్య భాస్కర్ దేవయ్య గోపాల్ రవీంద్ర లక్ష్మణ్ శ్రీను భీమయ్య లింగం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసిన కామాక్షి



అల్లంపూర్ మేజర్ న్యూస్: రాజ్యాంగ భారత రత్న బాబా సహాయం అంబేద్కర్ విగ్రహానికి బుధవారం రోజు వివేకానంద యూత్ సభ్యురాలు కామాక్షి అల్లంపూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామాక్షి మాట్లాడుతూ ఈ సందర్భంగా వివేకానంద యూత్ కమిటీ సభ్యురాలు కామాక్షి మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగిందన్నారు. భారతదేశంలో రాజ్యాంగాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ రచించకపోతే ఆయా వర్గాలు ఎస్సీ ఎస్టీ, బిసి వర్గాలు నేడు రాజ్యాంగాన్ని రిజర్వేషన్లు పొందలేకపోతున్నారని అన్నారు. ఓటు అనే ఆయుధం ప్రతి ఒక్క సామాన్యునికి కల్పించిన హక్కును నేడు ఓటర్లు ఎవరు స్వేచ్ఛగా ఉపయోగించలేకపోతున్నారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఎస్సీ రిజర్వేషన్లలో ప్రతి ఒక్క వ్యక్తి తమ హక్కును ఉపయోగించుకోవాలని బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఎనుముల రేవంత్ రెడ్డి ని సీఎంగా ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం..

### - వనపర్తిలో అంబరానంటిన కాంగ్రెస్ సంబురాలు





వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : ఎనుముల రేవంత్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తెలంగాణ రాష్ట్ర సీఎం గా ప్రకటించడంతో బుధవారం వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో సంబురాలు అంబరాన్నంటాయి. పట్టణంలో ని రాజీవ్ చౌరస్తా లో బానాసంచాలు పేల్చి వార్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి పాలమూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా వేడుకలు జరిపారు. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి పెద్ద ఎత్తున వనపర్తి నుంచి హైదరాబాద్ తరలి వెళ్లనున్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్, వెంటయ్య యాదవ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడేంట్ కదిరే రాములు యాదవ్, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి




కొత్తకోట మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్యా లయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకల సందర్భంగా బుధవారం మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేషినీ విశ్వేశ్వేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళి అర్పించి ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భం లో వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అణగారిన,బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి రాజ్యాంగంలో పొందుపరిచిన విషయాలను గుర్తుచేసుకొని ఆయన చేసిన సేవలను కొనియాడి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు,అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జనంపల్లి ఇజ్రాయిల్,మున్సిపల్ కౌన్సిలర్లు పద్మ అయ్యన్న,రామ్మోహన్ రెడ్డి, సంధ్య చింతలపల్లి రవీందర్ రెడ్డి,ఖాజ మైనోద్దిన్,మహేశ్వరి రాములు యాదవ్,హోటల్ రాములు యాదవ్,సంధ్య మన్యం యాదవ్,ఎరుకలి తిరుపతయ్య, కో ఆప్షన్ సభ్యులు వసీంఖాన్,తహసీన్ వహీద్ అలీ,మాజీ వార్డు సభ్యులు సుభాష్,బిఆర్ఎస్ నేతలు వినోద్ సాగర్,15వ వార్డు యూత్ అధ్యక్షులు ఎండి సాదిక్,దేవరాజు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



అడ్డాకుల, మేజర్ న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 76వ వర్ధంతిని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, మండల అధ్యక్షులు తోట శ్రీహరి, అడ్డాకుల ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్, పట్టణ అధ్యక్షులు కుమ్మరి పరశురాములు, నాయకులు పొన్నకల్ దోనూరు హేమవర్ధన్ రెడ్డి, పొన్నకల్ విజయ కుమార్ రెడ్డి, దశరథ రెడ్డి, భీమన్న యాదవ్, శేఖర్ రెడ్డి, వేగనాథ్, మోహన్, జగదీశ్ చారి, రమేష్. హనుమంతు, హజహర్, శరవంద, మసన్న, పాల్గొన్నారు.

## ప్రపంచానికే మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



ఉప్పునుంతల: మేజర్ న్యూస్: దళిత, బహుజనుల జనోద్ధారకులు బీఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి అన్నారు. బుదవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు గా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత స్వాతంత్ర్య సమరయోధుడు రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. హిందూ కోడ్ బిల్లు ద్వారా సమాజంలో మహిళలకు సముచిత స్థానం కల్పించేందుకు సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. కమాన్ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు స్ఫూర్తి ప్రదాతగా చరిత్రలోనే కాకుండా మహిళల జీవితాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఆయన రాసిన భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలు ఉన్నతంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్ట సరితా అనంతరెడ్డి ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి అంబేద్కర్ సంఘం నాయకులు లక్ష్మయ్య రామచంద్రయ్య సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీను కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు శేఖర్ గౌడ్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి జన్మ దిన వేడుకలు

**- వనపర్తి చేయూత అశ్రమంలో వృద్ధులకు సన్మానం...**



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : సీఎల్పీ నేత,పాలమూరు ముద్దు బిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మ దినం సందర్భంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ని చేయూత ఆశ్రమంలో వృద్ధులను శాలువాలతో మాజీ మార్కెట్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడు సన్మా నించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎంతో పట్టుదలతో రాజకీయాల్లో అంచెలంచెలు ఎదిగారన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డి శ్రమ,కృషి ఉందన్నారు. గురువారం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేయనున్నారని ఆయన చెప్పారు. రేవంత్ రెడ్డి వనపర్తి లో ఇంటర్ వరకు విద్యాభ్యాసం చేశారని ఆయన గుర్తు చేశారు. కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వనపర్తి లో బలమైన అనుచర వర్గం ఉందన్నారు.ఆయన సీఎం కావాలని ప్రతి ఒక్కరు కోరుకున్నారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రేవంత్ రెడ్డి సీఎం చేయుటకు సంకేతాలు ఇచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రం లో భాగంగా వనపర్తి జిల్లా అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి కృషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆశ్రమంలో ఆయన శాలువాలతో వృద్ధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, మాజీ కౌన్సిలర్ ప్రేమలీల, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు ఇర్షద్, గంధం చిట్టెమ్మ, జయమ్మ, వెంకటేష్ ,భాస్కర్ ,శ్రీధర్, లోక్య నాయక్, శ్రీనివాసులు, విజయ్, అనిల్, మహేష్, బొల్లి శేఖర్, గంధం విజయ్, ఆంజనేయులు, చిట్యాల వెంకటేష్, కిషన్, ఎండి రుక్కు మైనుద్దీన్, ఎన్ రాములు , బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి...

కల్వకుర్తి మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు బుధవారం కల్వకుర్తిలో కాంగ్రెస్, బిఆర్ఎస్, మాలమహానాడు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో నాయకులు వేరు వేరుగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ చూపిన అడుగుజాడల్లో నడవాలన్నారు, ఆయన చేసిన సేవలను కొనియాడారు, కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ చైర్మన్ శ్రీశైలం, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, వైస్ ఎంపీపీ గోవర్ధన్, శ్రీకాంత్ రెడ్డి, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంబల సుధాకర్, జిల్లెల సర్పంచ్ ఎముక జంగయ్య, దామోదర్ రెడ్డి, బోజి రెడ్డి, బంగారయ్య, జంగయ్య, గోరటి శ్రీనివాసులు, హన్మనాయక్, పాండురంగ రెడ్డి, సతీష్, శేఖర్, రావుల శ్రీనివాసులు, నరేందర్, అంజి యాదవ్, అరిప్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి



కృష్ణ మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో,వారి ఆశయ సాధనను కొనసాగిస్తూ ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ అన్నారు. బుధవారం అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని హిందూపూర్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహనికి యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న, ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ జీవితం భావితరాలకు స్ఫూర్తి దాయకమని అంటారనితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కావున నేటి యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బుశప్ప ,ఉపాధ్యక్షులు సుభాష్, కార్యవర్గ సభ్యులు అంజప్ప,వికాష్,మారెప్ప,నర్సప్ప,అక్బర్,శంకరప్ప, మహేంద్ర,అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



గద్వాల మేజర్ న్యూస్: రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ భీంరావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గద్వాల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోని మహనీయుడు అంబేద్కర్ విగ్రహానికి జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి వ్యక్తి అని కోనియాడారు. దళిత కుటుంబం నుంచి వచ్చి.. అణగారిన వర్గాల ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తులలో ఒకరిగా అంబేద్కర్ నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, నాయకులు సీనియర్ కౌన్సిలర్ గంజిపేట్ శంకర్, మాజీ మార్కెట్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, గద్వాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ కౌన్సిలర్ ఇషాక్, కౌన్సిలర్ శరద సురేష్, మాజీ కౌన్సిలర్లు తుమ్మల నరసింహ, నాగేందర్ యాదవ్, ఎలప్ప, తిమ్మన్న పులిపాటి వెంకటేష్, మాజీ సర్పంచ్ పూడూర్ ఈశ్వర్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, వెంకటస్వామి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమల్, గద్వాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి నందు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు కిఫాయత్, ఇమ్మానేయిల్, ఆనంద్ గౌడ్, తిమోతి, ఇలియాస్, ఆనంద్, పెద్దపల్లి రాజశేఖరరెడ్డి, గంజిపేట రాము, జాంగీర్, ముక్రం, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, కృష్ణయ్య గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, ఎకే, వెంకటన్న, కరాటే నృత్యం, మాల శ్రీనివాసులు, పెదొడ్డి రామకృష్ణ, బోయ శ్రీను, కృష్ణమూర్తి, కుంట రవి, నవీన్, సామి తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగ రచయితకు వందనాలు



ఆత్మకూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆత్మకూర్ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ 67వ వర్ధంతి ని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ నల్గొండ శ్రీనివాసులు మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా గాలి పంపు శ్రీనివాసు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ మహా మేధావి అనటానికి ఆయన రచించిన రాజ్యాంగమే అందుకు నిదర్శనమని, బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని వారు కొనియాడారు. ఆయన వ్రాసిన రాజ్యాంగం వల్ల ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇనుముల కిషోర్ బోరెల్లి రాము మాసన్న కురుమూర్తి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పదవికి సమర్థత కలిగిన వ్యక్తి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



నవాబ్ పేట మేజర్ న్యూస్ : తెలంగాణ ఏర్పడ్డాక జడ్చర్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేసిన ఘనత జడ్చర్ల చరిత్రలోనే ఇది గొప్ప విజయం జనంపల్లి అనిరుధ్ రెడ్డికి దక్కింది .తెలంగాణ రాష్ట్రంలో గురువారం కొత్తగా కొలువుతీరనున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా నియమించే యోచనలో అధిష్టానం ఉన్నట్టు తెలుస్తోంది. పట్టువద వదలని విక్రమార్కుడిలా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తూనే అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రజల్లో సముచిత స్థానం సంపాదించాడు. నవంబర్ 2023 లో జరిగిన ఎన్నికల్లో పదిహేను వేలకు పైగా మెజారిటీ తో ఘన విజయం సాధించాడు. జడ్చర్ల నియోజకవర్గం ప్రజల అభివృద్దే ధేయంగా కృషి చేయాలని ప్రజలు మెజారిటీతో గెలిపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనిరుధ్ రెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తున్న క్యాబినెట్ లో అనిరుధ్ రెడ్డి కి మంత్రి పదవి కేటాయిస్తే నియోజకవర్గాన్నే కాకుండా మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా అభివృద్ధికి బాటలు వేస్తుడని జడ్చర్ల ప్రజలు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అయిజలో మహనీయుడికి మహా నివాళి

**భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారికి ఘనంగా 67 వ.వర్ధంతి**



అయిజ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగా నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని సందర్భంగా జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం కేంద్రంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన విగ్రహానికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి వక్తలు అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శ%శీ%గా తీసుకొని ఇప్పుడున్న యువత, విద్యార్తులు అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.రిజర్వేషన్తో అధికారములో ఉండి అంబేద్కర్ విగ్రానికి పూలమాల వేయలేని పరిస్థితిలో మన అధికారులు ఉన్నారని ఆవేదన చెందారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో అయిజ ఎంపిడిఓ సాయిప్రకాష్ దండోరా సీనియర్ నాయకులు ఆంజనేయులు మాదిగ, పులికల్ ప్రభాకర్ మాదిగ, డాక్టర్ రాజు, శాస్త్రీ, బిఆర్ఎస్ 4వ వార్డ్ కౌన్సిలర్ నాగమ్మ కాంగ్రెస్ నాయకులు మైనర్ బాబు, బిఆర్ఎస్ నాయకులు అంజిబాబు, మల్లికార్జున్, మహేందర్, బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు మారెప్ప,హోలియ దాసరి జిల్లా నాయకులు వెంకటేష్,బోయ సంఘం రవి,రజక సంఘం అంజి, బిజెపి నాయకులు మాదన్న పాల్గొన్నారు.

**శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో కోటి శివలింగాల ప్రతిష్ట మహోత్సవాలు**





కొత్తకోట మేజర్ న్యూస్ : వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శ్రీకోటి లింగేశ్వరదత్తదేవస్థానములో కోటి శివలింగాల ప్రతిష్ట మహోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. బుధవారం పదవరోజు కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కోటి శివలింగాల ప్రతిష్టలో పాల్గొన్నారు. మొదట అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో రుద్రహోమం చేయించి పూర్ణాహుతి సమర్పించి మహామంగళహారతి సమర్పణ నిర్వహించి 20 శివకోటి యంత్రాల ద్వారా పదకొండు వేల లింగాలు రూద్రపారయణంతో పూజలు చేసి తమ స్వహస్తాలతో ప్రతిష్ట నిర్వహించారు. భక్తులకు ఆలయకమిటీ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రుమాళ్ళమహేశ్వర్ ఆలయప్రధానకార్యదర్శి రుమాళ్ళశేఖర్, ఆలయ అర్చకులు జగదీష్ స్వామి, అనిల్ స్వామి, రుమాళ్ళజగధీశ్వర్ స్వామి పాల్గొన్నారు.

# దళిత, బహుజనుల జనోద్ధారకులు బీఆర్ అంబేద్కర్...

**-వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు చీర్ల చందర్ -వనపర్తి పట్టణంలో ఘనంగా బీఆర్ అంబేద్కర్ 76వర్ధంతి వేడుకలు.**



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్: దళిత, బహుజనుల జనోద్ధారకులు బీఆర్ అంబేద్కర్ అని వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్య క్షులు చీర్ల చందర్ అన్నారు. బుధవారం వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్య క్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్దంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు గా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. హిందూ కోడ్ బిల్లు ద్వారా సమాజంలో మహిళలకు సముచిత స్థానం కల్పించేందుకు సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. కమాన్ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు స్ఫూర్తి ప్రదాతగా చరిత్రలోనే కాకుండా మహిళల జీవితాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఆయన రాసిన భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలు ఉన్నతంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, కౌన్సిలర్ చీర్ల సత్యం, కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి, కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా , పట్టణ నాయకులు బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల మహిళ, మత్స్యకార నాయకులు, మాజీ కౌన్సిలర్ కోఆప్షన్స్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంటేష్ , యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ, సేవాదళ్ విభాగాల నేతలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి



జడ్చర్ల, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డా. బి. ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని జడ్చర్ల( బాదేపల్లి) మున్సిపాలిటీలో ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకై పాటుపడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు జయమ్మ, లత, లావణ్య, శిరీష, గౌరీ, సుమతి, సంస్కారభారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, గోపాల్ గౌడ్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకుగాను జర్నలిస్టులకు సన్మానం...




జడ్చర్ల,మేజర్ న్యూస్ : సూర్య తెలుగు దినపత్రికలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను జడ్చర్ల నియోజకవర్గ పాత్రికే యులను బుధవారం మహబూబ్ నగర్ గర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సూర్య దినపత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో ఇన్చార్జ్ శివకుమార్ జడ్చర్ల పాత్రికేయులు సురేందర్, రాజాపూర్ పాత్రికేయులు మహేష్, బాలానగర్ పాత్రికేయులు లక్ష్మణ్, మిడ్జిల్ పాత్రికేయులు కేశవ్ తదితర పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని వివిధ మండలాలకు చెందిన పాత్రికేయులు ఉన్నారు.

## డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి



లింగాల,మేజర్ న్యూస్: డిసిసి అధ్యక్షులుగా నాగర్ కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నిర్విరామంగా కృషి చేస్తూ, అచ్చంపేట నియోజకవర్గంలో ప్రజల పక్షాన నిలిచి పోరాడి శాసనసభ్యులుగా రెండవసారి గెలిచిన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ లింగస్వామి ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం వల్లభాపూర్ గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ కెసిఆర్ నిరంకుశ పాలన, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కాంగ్రెస్ కు ప్రాణం పోసిన వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వడం న్యాయమని అన్నారు.అచ్చంపేట నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో అచ్చంపేట చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో బిఆర్ఎస్ ప్రత్యర్థి గువ్వల బాలరాజు పై 49 ,346 ఓట్ల అత్యధిక మెజార్టీ సాధించడంతో పాటు ప్రస్తుత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక మెజార్టీ ఇదే కావడం వంశీకృష్ణ పనితనానికి నిదర్శనమని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో గత 19 సంవత్సరాలుగా కష్టకాలంలో కూడా కాంగ్రెస్ పార్టీని వీడకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం జెడ్పీ చైర్మెన్ పదవికి ఆశ చూపిన నిస్వార్థంగా పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన పనిచేస్తూ వచ్చారని గుర్తుచేశారు. వంశీకృష్ణ కు అన్నారు.నల్లమల ముద్దుబిడ్డకు మంత్రి పదవి ఇస్తే అచ్చంపేట ప్రాంతం అభివృద్ధితో పాటు సంక్షేమ రంగంలో ముందుంటుందని అన్నారు. నాగర్ కర్నూల్ డిసిసి ప్రెసిడెంట్ గా ఉంటూ నాలుగు నియో జకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడంలో ఎమ్మెల్యే వంశీ కృష్ణ కృషి ఎంతో దాగి ఉందని ఆయన కొనియాడారు. అచ్చంపేట ప్రాంతంలో వంశీకృష్ణకు బ్రహ్మరథం పట్టిన ప్రతి ఒక్క కార్యకర్త నాయకులకు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసింహ, రైతు కమిటీ అధ్యక్షుడు వీరారావు, వార్డ్ సభ్యులు శ్రీనివాసులు, ఆంజనేయులు, శ్రీధర్, లింగస్వామి, రాజు , కృష్ణయ్య, నరసింహ ,అనిల్ ,సాగర్, హరీష్ గౌడ్,ఉషన్న, వెంకటయ్య, మల్లయ్య, మల్లయ్య, శంకర్, సైదులు,శ్రీ కాంతా,బాలస్వామి,కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యలో ప్రతిభ చూపిన ప్రభుత్వ ఉపాధ్యాయుడి కూతురు హారిక



అయిజ మేజర్ న్యూస్ : అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు యం.రాజేశ్వర్ రెడ్డి,యం.శారద దేవి ప్రథమ పుత్రిక డా.హారిక యం.డి పీడియాట్రిక్ 2023 నీట్ సూపర్ స్పెషాలిటీలో అల్ ఇండియా 22వ ర్యాంకు సాధించి తెలంగాణకు కేటాయించిన ఒకే ఒక్క పిడియట్రిక్ న్యూరాలజి సీటును సాధించినది అని తల్లిదండ్రులు తెలిపారు. సామాజిక కార్యకర్త రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు డిఎండి.తాహెర్ చేతుల మీదుగా డా.వెంకటస్వామి , డా. నవీన్ కుమార్,గోదాం అక్బర్,డబుల్ బాషా ల ఆధ్వర్యంలో ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా డా.హారిక మాట్లాడుతూ మా తల్లిదండ్రుల ప్రోత్సాహం,మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు మీలాంటి సామాజిక నాయకులు కూడ ఎప్పటికీ అప్పుడు నన్ను చదువుకునేలా ప్రోత్సహించారు అప్రోత్సాహం వల్లనే ఈరోజు ఇంతటి ఘనతను సాధించాను అని చెప్పారు. కొసమెరుపు ఏమనగా వీరి ద్వితీయ పుత్రిక ఎం.కీర్తన కూడా ప్రస్తుతం యం.బి. బి.యస్ తృతీయ సంవత్సరం పూర్తి చేసుకోబోతోంది అని వారి తల్లిదండ్రులు సంతోషంగా హర్షం వ్యక్తం చేశారు. ఒక సాధారణ తల్లిదండ్రులైన ప్రభుత్వ ఉపాధ్యాయుడికి ఇంతకంటే మాకు ఆనందం ఏం కావాలని హారిక తండ్రి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో తాహెర్, వెంకటస్వామి, నవీన్ , అక్బర్ , భాష తదితరులు పాల్గొన్నారు.

## అంగనివాడి చిన్నారులకు పలకల పంపిణీ....



కల్వకుర్తి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎల్లికట్ట అంగన్ వాడి కేంద్రంలోని చిన్నారులకు మన సేవా సమితి ఆధ్వర్యంలో మన సేవా సమితి అధ్యక్షులు వేణుగోపాల్ పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి ప్రగతికి పునాదులు, వారి అభిన్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు, ప్రతి చిన్నారులకు పౌష్టికాహారం అందే విధంగా చూడాల్సి భాద్యత మన అందరిపై ఉందన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు చంద్రకళ, మన సేవా సమితి సభ్యులు సైదులుగౌడ్, రాజేష్, మణేమ్మ, అయాలు శాంతమ్మ, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో...డా. బి. ఆర్.అంబేద్కర్ వర్ధంతి



జడ్చర్ల మేజర్ న్యూస్ : డా. బి. ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జడ్చర్ల సిగ్నల్ గడ్డ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జెడ్పి వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. భారతరత్న డాక్టర్ %దీ=% అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అంబేద్కర్ రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కును కల్పించడం జరిగిందన్నారు. దళితులకు రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టైగర్ జంగయ్య, కరాటే శ్రీను, బృందం గోపాల్, డి. కృష్ణయ్య, శంకర్ నాయక్, లింగంపేట భీంరాజ్, ముడా డైరెక్టర్ ఇంతియాజ్, పరమటయ్య, అంజయ్య, చిట్యాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



గండీడ్ మేజర్ న్యూస్: బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకలి బాలకృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని వారి ఆశయ సాధనల కోసం కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న ఎనుముల రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేయాలని కోరారు.రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



ధనవాడ మేజర్ న్యూస్ : ధనవాడ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో చిట్టెం మాధవరెడ్డిమాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన దేశానికి ఎన్నో సేవలు చేశారని ప్రతి ఒక్కరు చదువుతున్నారంటే అది అంబేద్కర్ భిక్షనే అనితెలిపారు.ఇట్టి కార్యక్రమంలో చిట్టెం మాధవరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావాలి నరహరి ముదిరాజ్, ఊసు బాలకృష్ణ,గాజుల శివకుమార్, లక్ష్మయ్య గౌడ్, రహిమాన్ ఖాన్, కించె రఘువీర్, ఆనంద్ గౌడ్ , నీరటి రామచంద్రయ్యముదిరాజ్, సుందర్ లక్ష్మయ్య ముదిరాజ్, జట్రంరాజేష్ గౌడ్, అబ్దుల్ ఖాదర్, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

# వాకిటి శ్రీహరికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి



గద్వాల మేజర్ న్యూస్: ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మక్తల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే గా ఎన్నికైన వాకిటి శ్రీహరి ముదిరాజ్ కి తెలంగాణ రాష్ట్ర

**- తెలుగు ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు డిటిడిసి నరసింహులు**

మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తెలుగు ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు డిటిడిసి నరసింహులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం పట్ల తెలుగు ముదిరాజ్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు నర్సింహులు, తాలూకా అధ్యక్షుడు టీఎన్ఆర్ జగదీశ్, తాలూకా ప్రధాన కార్యదర్శి దడవాయి నరసింహులు అభినందనలు తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని తెలుగు ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలుగు ముదిరాజులను బీసీ డి నుంచి బిసిఏలోకి మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గొబ్బూరు శ్రీనివాస్, నందిన్నే రాఘవేంద్ర, జిల్లా సలహాదారులు చాపల చిన్న, భాస్కర్, కేకే వెంకట్, డబిలేటి నరసింహులు, టి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



గద్వాల మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేపు ప్రమాణ స్వీకారం చేస్తున్న రేవంత్ రెడ్డిని గద్వాల కాంగ్రెస్ నాయకురాలు సరిత తిరుపతయ్య దంపతులు హైదరాబాదులో కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా, బొకేలతో సన్మానించారు. వీరి వెంట బండ్ల సోదరులు చంద్రశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల ప్రాంతంలో కృష్ణమూర్తి, అమరావతి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి





దేవరకద్ర మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 76వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బుధవారం నాడు ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు.మాజీ ఎంపీటీసీ వెంకట్ రాములు. వార్డ్ నెంబర్ చెన్నప్ప. జెగన్. చిన్న నర్సింహులు.వెంకట్. రమాస్వామి.బలు.సాయి రమంజ.చెంద్రశేఖర్ .ప్రదిప్ కుమార్.వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బలుసుపల్లి గ్రామంలో పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు పెద్దల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి. అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



కోయిలకొండ మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కోయిలకొండలో భీ ఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళ్ళు అర్పించిన %దీ=ూ% పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బహుజనులు తదితరులు కార్యక్రమంలో పాల్గొని మహానీయునికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల %దీ=ూ% పార్టీ అధ్యక్షుడు బి కృష్ణ య్య, నాయకులు రాజు కుమార్, లక్ష్మి నారాయణ గౌడ్,రాజు, నగేష్, నారాయణ గౌడ్, అంజి, వాడేన్న, శ్రీను, రవి, సూరి, శంకర్,నందు, వాడేన్న సత్యనారాయణ, కమల్, రమేష్, నరేష్, నవీన్, శేఖర్, బాలరాజు, రుస్తుము, వెంకట్, శ్రీకాంత్,శ్రీరాం, వెంకట్, విరూ, తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా నివాళులు



నవాబ్ పేట మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా నవాబ్ పేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఆయన చిత్రపటానికి రాజకీయ నాయకులు యువజన సంఘాల నాయకులు అభిమానులు పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి చేసిన సేవలను, రాజ్యాంగం లో కల్పించిన హక్కులు చట్టాలను గుర్తు చేశారు. మహానీయుల ఆశయాలు కొనసాగించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరి భాధ్యత అని పేర్కొన్నారు.

## అంబేద్కర్ అందరి వారు

### -చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి....

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 6) : అట్టడుగు వర్గాల జీవితాలలో వెలుగు నింపిన మహానీయుడు భారత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి సందర్భంగా చేవెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సమాజంలో నెలకొన్న అంటరానితనంపై జీవితాంతం పోరాడిన మహానీయుడని, ఆయన చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. అంబేద్కర్ కొందరివాడు కాదని, అందరివాడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, పడాల రాములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మహిళా అధ్యక్షులు దేవర సమతావెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు మల్లారెడ్డి, శ్రీనివాస్, నాయకులు పాండు, బ్యాగరి రాములు, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గజ్జెల యాదయ్య, ఖదీర్ తదితరులు ఉన్నారు.

## పేదల బతుకుల్లో వెలుగు నింపిన మహానీయులు అంబేద్కర్

### -బీజేపీ ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి....

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 6) : పేదల బతుకుల్లో వెలుగు నింపిన రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి సందర్భంగా బుధవారం చేవెళ్లలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం బడుగులకు ఆశజ్యోతిగా నిలిచిందన్నారు. సమసమాజ నిర్మాణం కోసం ప్రతిక్షణ పరితపించిన వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన అడుడుగజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని, నేటి యువత ఆయన చూపించిన మార్గంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో దళితమోర్చ అధ్యక్షులు ఆశోక్, నాయకులు చేగూరి ప్రవీణ్‌రెడ్డి, బండారి చంద్రశేఖర్‌రెడ్డి, వడ్డే గణేష్,భాస్కర్, జయసింహా, పెద్దోళ్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అబేద్కర్ వర్ధంతి



కోయిల్ కొండ మండల కేంద్రంలో బుదవారం అంబేద్కర్ వర్ధంతి సంధర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలోకాంగ్రేస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.

## బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కు కృషి చేయాలి చేయాలి



లింగాల ,మేజర్ న్యూస్: దళితుల ఆశాజ్యోతి ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బంగారయ్య అన్నారు. బుధవారం అంబేద్కర్ 64వ వర్ధంతి సందర్భంగా అంబటిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని అణ గారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు నిరూపమా నిరుపమానమని అన్నారు. కుల నిర్మూలన కోసం ఉద్యమించడమే అందరూ అంబేద్కర్ కు అర్పించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భీముడు,అశోక్ మన్సూర్ పాల్గొన్నారు.

## భారీ గజమాలతో సబితా రెడ్డికి శుభాకాంక్షలు

కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 06): మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఘన విజయం సాధించిన సందర్భంగా భారీ గజమాలతో శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం నగరంలోని శ్రీనగర్ కాలనీ ఆమె నివాసంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామ మహేందర్ రెడ్డి, సామ సురేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించిన అభినందనలు తెలిపారు. గుడిమల్కాపూర్ బాలాజీ నగర్ కాలనీ వాసులు బి డబ్ల్యూఏ మెంబర్స్ శేఖర్ రెడ్డి, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మాధవ రెడ్డి , రామ్ రెడ్డి, కిషన్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ ఆడికి మల్లికార్జున్, జనరల్ సెక్రెటరీ సామ సురేందర్ రెడ్డి , ఇసి మెంబర్ వెంకట రమణ, పుల్కారి రామారావు, రామరాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# నాగర్ కర్నూల్ సీఈవోకు సెలవు

## బిరెచ్చగొట్టే పోస్టింగులు వద్దంటూ బిఆర్ఎస్ కార్యకర్తలకు హితవు.



నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్: నాగర్ కర్నూల్ సీఈవోగా, ఆర్కిటెక్చర్ గా తనకు తానే ప్రకటించుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కొద్దిరోజులు విదేశాలకు వెళ్లనున్నట్లు కార్యకర్తల వద్ద సెలవు తీసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎమ్మెల్యేగా ఆయనకు 5 సంవత్సరాల పాటు సెలవు ప్రకటించగా ఓటమి తర్వాత బుధవారం నాగర్ కర్నూల్ వచ్చిన ఆయన ప్రస్తుతం విదేశాలకు వెళ్లేందుకు కార్యకర్తలతో సెలవు తీసుకున్నారు. బుధవారం మధ్యాహ్నం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మర్రి కార్యకర్తల సమావేశం తో పాటు విలేకరుల సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మర్రి విలేకరులతో మాట్లాడుతూ రెచ్చగొట్టే విధంగా కార్యకర్తలు మాట్లాడవద్దని హితవు పలికారు. ఎన్నికల్లో గొడవలు సహజమని గెలిచినవారు అభివృద్ధిపై దృష్టి సారించాలే తప్ప తమ పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయవద్దని కోరారు. పత్రికలు ప్రభుత్వం ప్రతిపక్షాలు చేసే మంచి చెడు పనులను ప్రజలకు తెలియజేయాలని కోరారు. తాను చేసిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా ఆయన ఏకరువు పెడుతూ తను ఇంతకాలం చేసిన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానన్నారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కంట తడి పెట్టినట్టు తెలిసింది. సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టింగ్లు పెట్టవద్దని ప్రభుత్వం వాళ్లది ఉంది కాబట్టి రెచ్చగొట్టే విధంగా వ్యవహరించవద్దని కార్యకర్తలను కోరినట్లు కూడా తెలిసింది .ఇదే క్రమంలో పాదయాత్ర సందర్భంగా తనకు అనారోగ్యం ఏర్పడిందని చికిత్స కోసం ఆరు నెలలపాటు విదేశాలకు వెళుతున్నానని బహుశా ఫోన్ కూడా అందుబాటులో ఉండకపోవచ్చని ఏదైనా ఇబ్బందులు వస్తే తన అనుచరుడు జక్కా రఘునందన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు టచ్ లో ఉంటారని మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలకు సూచించినట్టు తెలిసింది. కాగా తను అధికారంలో ఉండగా ఆక్రమనలు, దౌర్జన్యాలు, దూషణలతో దశాబ్ద కాలం గడిపిన ఆయన అధికారం కోల్పోయిన తర్వాత కార్యకర్తలకు సోషల్ మీడియాకు సు ద్దులు చెప్పడాన్ని పలువురు ఎద్దేవా చేస్తున్నారు. ఇదే పని ముందుగా చేసి ఉంటే ఈ పరిస్థితి దాపురించి ఉండేది కాదు కదా అంటున్నారు. ఏదేమైనా నాగర్ కర్నూల్ సీఈఓ సెలవు దొరికినట్లే.

## ప్రజాసేవకే జీవితం అంకితం...

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్ రెడ్డి....



కల్వకుర్తి మేజర్ న్యూస్ : ప్రజాసేవకే నా జీవితం అంకితమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్ రెడ్డి అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు, అవినీతి, అక్రమాలకు పాల్పడిన ప్రభుత్వానికి స్వస్తి పలికి ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని ఆశాదిత్ రెడ్డి పేర్కొన్నారు, పేదలను గుండెల్లో పెట్టుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు, కాంగ్రెస్ అధికారంలోకి రావడం తెలంగాణకు, ఈ ప్రాంతానికి మంచి రోజులు వచ్చాయన్నారు, ముఖ్యమంత్రిగా ఈ ప్రాంత ముద్దుబిడ్డ ఎనుమల రేవంత్ రెడ్డి నేడు ప్రమాణ స్వీకారం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు, ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక సరైన నాయకుడు ఎనుముల రేవంత్ రెడ్డి రావడం శుభ పరిణామన్నారు, ముఖ్యమంత్రి గా ఎనుమల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి ఎన్నిక కావడం పట్ల కల్వకుర్తి రూపురేఖలు మారుతాయని ఆశాదీప్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని, వారి అభివృద్ధి కోసం అండగా ఉంటానని ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



వంగూరు మేజర్ న్యూస్. మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన కుంభం గోపి 38 అనే వ్యక్తి గుండెపోటుతో బుధవారం అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. గ్రామానికి చెందిన అంకు సురేందర్ ఇట్టి విషయాన్ని తెలుసుకుని గ్రామ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

## నాటవెల్లి గ్రామం లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి





కొత్తకోట మేజర్ న్యూస్ : కొత్తకోట మండల పరిధిలోని నాటవెల్లి గ్రామం లో బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష్యులు నాగరపు బీచుపల్లి యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష్యులు నాగరపు బీచుపల్లి యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన అడుగు జాడల్లో నడవాలని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడని, న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడని అన్నారు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశాడని తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడని అన్నారు. 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఇతనికి మరణాంతరం ప్రకటించిందని, భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడుడాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపు రాములు,ఆటో బాలరాం,కృష్ణయ్య గౌడ్, వార్డ్ మెంబర్ రాములు, రమేష్, అశోక్, సోషల్ మీడియా బొందల ప్రశాంత్, పాష,ఖాదర్,కళ్యాణ్,సుదర్శన్,శ్రీనివాసులు, సిద్దు, ధనుష్,తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి





మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 76వ వర్ధంతి మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో మహమ్మదాబాద్. గాదిర్యాల్. చౌదర్పల్లి. మంగంపేట్. మొకర్లబద్. బుధవారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ పితామహుడు భారతదేశ మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రివర్యులు గొప్ప సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహ్మదాబాద్ మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు , మాజీ ఎంపీపీ శాంతి రంగ్యానాయక్ , మాజీ సర్పంచులు రామ్ లాల్ , రాజేశ్వర్ , మాజీ కోఆప్షన్ మెంబర్ ఎస్.కె రహీం , జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పత్తి గోపాల్ , ఆర్ దస్తయ్య, వార్డు మెంబర్ ఇంతియాజ్, వేణు గౌడ్, అనంతయ్య గుప్తా, విష్ణువర్ధన్ రెడ్డి. జి చంద్రయ్య. పుట్టి శంకరయ్య. అంజి. బాల్రాజ్. బీములయ్య. అనంతయ్య. ఆంజనేయులు. వై బుడ్డయ్య. పాపిరెడ్డి, బిసి సెల్ ప్రెసిడెంట్ వెంకటేష్, భరత్ రాఘవేందర్ గౌడ్, శ్రీను వెంకటేష్, చిన్నయ్య, రవీందర్, నాగన్న, తలారి బాల్రాజ్, దానకారి రవి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సబ్ ఇన్స్పెక్టర్



పానగల్ (మేజర్ న్యూస్ ):- మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన గడ్డం బాలపీరు అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అతని కుటుంబానికి పానగల్ ఎస్సై వేణు అండగా నిలిచారు. మృతుడి భార్య శారద చిన్న చిన్న పిల్లలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందని తెలుసుకున్న ఎస్ఐ వేణు పెద్ద మనసుతో బుధవారం అన్నారం గ్రామానికి వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాలపీరు కుటుంబ సభ్యులకు రూ.10వేల నగదుతో పాటు, క్వింటలు బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వేణు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో బాలపీరు మృతి చెందిన నాటికి అతని భార్య 3రోజుల బాలింత అని ఆ కుటుంభ పరిస్థితిని చూసి కొంత బాధ కలిగించిందని అన్నారు. ఆర్థిక సహాయం చేసే అవకాశం ఉన్నవారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాలపీరు కుటుంబాన్ని ఆదుకోవాలని ఎస్సై వేణు దాతలను కోరారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాస్వామిక హక్కులు రక్షించుకోవాలి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



పాలమూరు మేజర్ న్యూస్ : మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాస్వామిక హక్కులను రక్షించుకొని ముందుకెళ్లాలని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు ప్రజాస్వామిక హక్కులు కాలరాశి, భౌతిక దాడులు ప్రలోభాలకు గురిచేసిన ప్పటికి తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చెప్పారు. తాను గెలిచినప్పటి నుంచి ఎంతోమంది ఫోను చేసి మరి సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దౌర్జన్యాలు, దాడులకు అడ్డుకట్ట వేసి ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చాను అన్నారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే చెట్ట పరంగా చర్యలు తీసుకొని ఉక్కు పాదంతో అణిచివేస్తామన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేసేందుకు కృషి చేస్తానని జిల్లాకు మంచి ప్రాజెక్టులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని విద్య ,వైద్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానన్నారు. త్వరలో సాంకేతిక వసతులతో క్యాంప్ ఆఫీస్ తీర్చిదిద్ది ప్రజల క్యాంప్ ఆఫీసుగా మారుస్తామన్నారు. సమావేశంలో టీపిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, నాయకులు లక్ష్మణ్ యాదవ్ చంద్రకుమార్, సిరాజ్ కాద్రి రాములు యాదవ్ మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్ పాల్గొన్నారు.

# గ్రామ ముఖద్వారాన్ని ప్రారంభించిన...పేట డీసీసీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి

మరికల్ మేజర్ న్యూస్ : మరికల్ మండలం తీలేరు గ్రామ స్టేజి దగ్గర నూతనంగా నిర్మించిన గ్రామ ముఖద్వారాన్ని నారాయణపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు కె ప్రశాంత్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.గ్రామ ముఖద్వారం వద్ద కే ప్రశాంత్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కే ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తన సొంత ఖర్చులతో గ్రామ ముఖద్వారాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రేవతమ్మ.కుటుంబ సభ్యులు అర్చన.దీపికా రెడ్డి.రవీందర్ రెడ్డి, ప్రశాంత్ కుమార్ రెడ్డి.ప్రకాష్ రెడ్డి.ఎంపీటీసీ సునీత.ఉప సర్పంచ్ బజరప్ప. గ్రామ నాయకులు కుమ్మరి రాజు.పటేల్ శివరాములు. ప్రభాకర్.వెంకట్ రెడ్డి. తిమ్మారెడ్డి.రవికుమార్.సలీం.కుర్మన్న గౌడ్.వెంకటేష్.పటేల్ శ్రీనివాసులు. ఆంజనేయులు.నవీన్ కుమార్.సంజీవ్ కుమార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జాతరలో కోడెదూడల వేలం : రూ.1.79 లక్షల ఆదాయం



చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ : శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు ముగిసిన జాతర కొనసాగుతుంది.జిల్లా ,పల్లె ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం స్వామివారిని దర్శించుకున్న అనంతరం మొక్కుల రూపేనా స్వామికి కోడెదూడ లను సమర్పించడం ఆనవాయితీ, భక్తుల సమర్పించిన కోడెదూడలను బుధవారం ఆలయ అధికారులు వేలంపాట నిర్వహించారు. 34 కోడెదూడ ల వేలంలో ఒక లక్ష 79 వేల రూపాయలు ఆదాయం రావడం జరిగిందని ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, చైర్మన్ ప్రతాప్ రెడ్డిలు తెలిపారు.













# సిపిడిటీం పాఠశాలల పరిశీలన



గోపాలపేట మేజర్ న్యూస్ : గోపాలపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను సి పి డి టీం పరిశీలించారు ఈ టీం మహబూబ్నగర్ జిల్లా నుండి వచ్చి పరిశీలించారు జడ్పిహెచ్ఎస్ గోపాల్పేట ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు పాఠశాల ఉపాధ్యాయుల కృషి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థుల నుండి అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరుచు వర్చాలని ఉపాధ్యాయులకు సూచించారు ఈ టీంలో గణితము సోషల్ సబ్జెక్టులలోని నిపుణులు రమణారెడ్డి శోభారాణి పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమాకాంత్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.